

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# 151జి.పిలు 1334 వార్డులు

**3503 సిబ్బంది రాండమైజేషన్ పూర్తి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 6 ప్రభాతవార్త:** రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి దేవరకద్ర, చిన్న చింతకుంట, కౌకుంట్ల, కోయిల్ కొండ, మిడ్జిల్, హన్వాడ మండలాలకు సంబంధించి రెండవ దశ ర్యాండమైజేషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అంతరాయాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. రెండవ దశ ఎన్నికలు జరిగే మండలాల్లోని 151 జిపిలు,1334 వార్డులకు కలిపి 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిపి 1601 పిఓలకు, 1902 ఓపిఓలకు, మొత్తం 3503 మందికి రాష్ట్ర ఎన్నికల సంఘం టి.పోల్ పోర్టల్ సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ నవీన్ పాల్గొన్నారు.



రెండవ దశ ర్యాండమైజేషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్, హాజరైన మీసేవ కేంద్రాల నిర్వహకులు

## మీసేవ కేంద్రాల్లో అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు...!

**ప్రతి మీ సేవ కేంద్రంలో రేట్ చార్టు (ధరల పట్టిక) తప్పనిసరి...!**

**నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు చేస్తున్నట్లు తెలితే మీ సేవ రద్దు : అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్**

**వనపర్తి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** మీ సేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ హెచ్చరించారు. శనివారం ఈడియం వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 72 మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. అలా కాదని నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు వసూళ్లకు పాల్పడి మీ సేవ కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ కేంద్రాలకు వచ్చే రైతులతో సహృదయంతో మెలిగి వారికి మంచి సేవలు అందించాలన్నారు. ప్రతి మీ సేవ కేంద్రంలో రేట్ చార్టు (ధరల పట్టిక) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే ఈడీఎం ఆధ్వర్యంలో బృందాలు ఏర్పాటు చేసి మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎక్కడైనా నిబంధనలను విరుద్ధంగా వసూళ్లు చేస్తున్నట్లు తేలితే మీ సేవ రద్దు చేయడమే కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్వాహకులు సమయపాలన పాటిస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డిఎం, మీసేవ కేంద్రాలు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నిర్వాహకులు

## 19న పిల్లలమర్రి జాతర

**- ఎమ్మెల్యే యెన్నంకు ఆహ్వాన పత్రిక అందజేసిన నిర్వాహకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్6,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నగ రంలో ప్రతీ సంవత్స రం సంప్రదాయంగా నిర్వహించే పిల్లల మర్రి జాత ర ఈ నెల 19వ తేదీన స్థానిక బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎమ్మె ల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిను ఆహ్వానిస్తూ, నిర్వాహక బృందం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు పిల్లల మర్రి జాతర వివరాలను వెల్లడించారు. గ్రామీణ సాంప్రదాయాలు, సాం స్కృతి, స్థానిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. చిన్నారు ల్లో మన సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది విస్తృతంగా జరిగే ఈ జాతరలో స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటారని. ఈసారి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, బెక్కెం జనార్ధన్, డాక్టర్ ప్రతిభ, జగపతి రావు, నాగభూషణం, నరేష్, రాజు సింహుడు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాతర విజయవంతం కావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసేందుకు నిర్వాహకులకు తమవంతు సహకారం అందిస్తామని భరోసానిచ్చారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లక్ష్మారెడ్డి, నాయకులు

## అంబేద్కర్ కృషితోనే చిన్న రాష్ట్రాలు

**- మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి**

**- జడ్చర్లలో రాజ్యాంగ రచయితకు ఘన నివాళి**

4

# విద్యకే తొలి ప్రాధాన్యత

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**సొంత నిధులతో డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణి**



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 6 ప్రభాతవార్త: విద్య రంగానికే తాను అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లోని టిడి గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తన స్వంత నిధులతో ప్రత్యేకంగా తయారు చేయించిన క్యూ ఆర్ కోడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందాలనే లక్ష్యంతోనే ఈ డిజిటల్ స్టడీ మెటీరియల్స్ ను ఏర్పాటు చేశామని, భవిష్యత్తు కోసం విద్యార్థులు బలమైన పునాదులు నిర్మించుకోవాలని, అందుకోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ గ్రామీణ వైద్యులు పాఠశాల పూర్వపు విద్యార్థి సురేందర్ లక్ష రూపాయల విరాళాన్ని విద్యా నిధికి ఇచ్చి, తాను చదివిన పాఠశాల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని ఆయన కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సురేందర్ కోరిక మేరకు ఆయన ఇచ్చిన విరాళంతోపాటు అవసరమైతే మరింత నిధులు కేటాయించి టిడి గుట్ట పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, మౌలిక వసతులు, గదుల సదుపాయాలు, స్మార్ట్ లెర్నింగ్ పరికరాలు, అన్నీ కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఈ పాఠశాలకు డిజిటల్ బోర్డులను అందించామని, ఆ డిజిటల్ బోర్డుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా కంటెంట్ నింపించామని, కొత్త పద్ధతుల్లో పాఠ్యాంశాలు అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థులు మంచి స్థాయిలో నేర్చుకుంటున్నారు" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ మాకు కార్పొరేట్ స్థాయిలో డిజిటల్ కంటెంట్, మెటీరియల్స్ అందించడం పట్ల చాలా ఆనందంగా ఉందని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా ఇలాంటి అవకాశాలు అరుదు అని అన్నారు. ఎమ్మెల్యే ఇచ్చే సదుపాయాలను ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మెల్యేకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని వారు తెలిపారు. ఎమ్మెల్యే మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న శతశాతం విద్యా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించబడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకై ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవ పట్ల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు మునీర్, చిన్న, ఫక్రు, చంద్రమోహన్, గ్రామీణ వైద్యులు సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణిరాం రాథోడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్‌ల దరఖాస్తులు 100శాతం దాటడమే లక్ష్యం

**పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పొందేలా అధికారులు పని చేయాలి**

**-కుల, ఆదాయ ధ్రువపత్రాల మంజూరుకు 45 రూపాయల రుసుం మించకుండా మీసేవ కేంద్రాలు తీసుకోవాలి**

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేసి విద్యార్థుల చదువులకు తోడ్పాటునందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్,ఆర్డీవోలు,తహసిల్దార్లు,మండలవిద్యాశాఖ అధికారులు, సంక్షేమశాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల స్కాలర్షిప్‌ల మంజూరుపై కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష నిర్వహించారు. రానున్న వారం రోజుల్లో జిల్లాలో స్కాలర్షిప్‌ల దరఖాస్తులను డిసెంబర్30 నాటికి 100శాతం దాటాలని కలెక్టర్ లక్ష్యాన్ని విధించారు.ఇందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమశాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఎంఈఓలు అంకితభావంతో పనిచేయాల్సిందిగా కోరారు.ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమదృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు. కులం ధ్రువపత్రం విషయంలో తహసిల్దార్లు జాప్యం లేకుండా సర్టిఫికెట్లు జారీచేయాలని ఆదేశించారు.బ్యాంక్ అధికారులు బ్యాంక్ అకౌంట్ ప్రారంభించే విషయంలో పూర్తి సహకా రం అందించాలని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్‌లను గ్రీన్ ఛానల్ ద్వారా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్.డీ.ఎం చంద్రశేఖర్‌ను ఆదేశిం చారు. ప్రత్యేకించి స్కాలర్షిప్ల కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రూపులో సమస్యలను పోస్ట్ చేయాలని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంతోమంది పేదవారు, కుటుంబంలో తల్లి,తండ్రిలేని వారు స్కాలర్షిప్‌లకోసం దరఖాస్తు చేసుకొంటున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు మానవతా దృక్పథంతో ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చేలా పనిచే యాలని జిల్లా కలెక్టర్ కోరారు. మీ సేవల ద్వారా పొందే కుల, ఆదాయం సర్టిఫికెట్లకు 45 రూపాయలకు మించకుండా తీసుకునేలా మీసేవ కేంద్రాలకు ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 3100 మంది ఎస్సీ విద్యార్థులు, 1800 మంది ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం అందించే ఉపకర వేతనాలకు అర్హులుగా ఉన్నారని వారందరికీ ఉపకార వేతనాలు అందేలా ఆయా సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థు ల వివరాలను వెంటనే సేకరించి, ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు మరియు ఎంతమంది విద్యార్థులు ఉపకార వేతనాలు చేసుకోవాల్సి ఉంటుందో పూర్తి వివరాలను వెల్లడించాలని డీఈఓ రమేష్ కుమార్‌ను ఆదేశించారు. ఉపకార వేతనాలు కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మాత్రమే ఉపకార వేతనాలకు అర్హులని, వసతి గృహాలు గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉపకార వేతనాలకు అనర్హులని ప్రతి అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ పి అమరేందర్, డీఈఓ రమేష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ కొల్లాపూర్ కల్వకుర్తి అచ్చంపేట ఆర్డీవోలు సురేష్ బాబు మాధవి బన్సిలాల్ జనార్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర అపూర్వం

**ట్రాఫిక్, క్రైమ్ నివారణ, విపత్తు నిర్వహణలో హోమ్ గార్డుల క్రమశిక్షణ సేవలు అమూల్యం**

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంసాపత్రాలు అందజేత**

**అర్హత కలిగిన హోంగార్డులకు డబల్ బెడ్ రూములు**

**63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీ**



హోంగార్డులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎస్పీ సునీత రెడ్డి

**వనపర్తి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** ప్రజాభద్రత, విపత్తు ప్రతిస్పందన, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి విభాగాల్లో హోమ్ గార్డులు అందిస్తున్న సేవలు అత్యంత అభినందనీయమైనవని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. శనివారం హోంగార్డ్స్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం సమావేశం భవనంలో జిల్లా ఎస్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా హోంగార్డులు జిల్లా ఎస్పీకి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ మాట్లాడారు. వనపర్తి జిల్లాలో 137 మంది హోం గార్డులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజల రక్షణ, అంతర్గత భద్రతలో పోలీసుశాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ 6న స్వచ్ఛంద ఏర్పాటైనదే హోంగార్డ్ వ్యవస్థని అత్యవసర పరిస్థితుల్లో, శాంతిభద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసుశాఖ చేస్తున్న కృషికి అదనపు బలం అందించేందుకు స్వచ్ఛంద సేవాభావంతో పనిచేసే, శిక్షణ పొందిన సిబ్బందే హోంగార్డ్స్ అని, హోంగార్డ్స్ కూడా పోలీసు వ్యవస్థలో భాగమని, వారి సంక్షేమానికి పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. హోంగార్డ్స్ సిబ్బంది రోజువారీ వేతనాన్ని 921 రూపాయల వేతనం నుండి 1000 రూపాయలకు పెంచడం, పరేడ్ అలవెన్స్‌ను 100 నుండి 200కు పెంచడం జరిగింది. ఆరోగ్య పరిరక్షణ కోసం ఆక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సహకారంతో 33 లక్షల హెల్త్ కవరేజ్ అందించబడుతోంది. పోలీసు సిబ్బందితో సమానంగా రైన్ కోట్, ఉలెన్ జాకెట్ వంటి అవసరమైన సామగ్రి అందించబడం జరుగుతుంది. యాక్సిడెంటల్ భీమా ప్రయోజనాలు అందిస్తూ. అసాధారణ మరణం పొందిన హోంగార్డ్ కుటుంబాలకు ఒక్కొక్కరికీ 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయబడం జరుగుతుందని అన్నారు. పోలీసు సాలరీ ప్యాకేజ్‌లో భాగంగా యాక్సిడెంటల్ డెత్‌కు 30 లక్షలు, ఇద్దరు పిల్లల చదువుకోసం ఒక్కొక్కరికి 2 లక్షలు ఆర్థిక ప్రయోజనం కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ మెడికల్ సర్వీసుల కోసం ప్రతిపాదన పరిశీలనలో ఉందని అన్నారు. అర్హత కలిగిన హోంగార్డ్ సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరుపై పరిశీలన కొనసాగుతోందని, త్వరలో కొత్త హోంగార్డ్స్ నియామకాలు చేపట్టడానికి సన్నహకాలు జరుగుతున్నాయని అన్నారు. పోలీసు కానిస్టేబుళ్లకు ఏమాత్రం తీసిపోకుండా, మీకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన హోంగార్డ్ సిబ్బందిని రివార్డ్స్ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, హోంగార్డు సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## గ్రామాలను అభివృద్ధి పరిచింది కేంద్ర ప్రభుత్వమే

**కాంగ్రెస్‌కు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు : ఎంపీ డీకే అరుణ**

**గద్వాల టౌన్ డిసెంబర్ 6, ప్రభాతవార్త:** గ్రామాలను అభివృద్ధి పరిచింది కేంద్ర ప్రభుత్వమే అని, భౌష్యత్తులో కూడా గ్రామాలను అభివృద్ధి కి కట్టుబడి పని చేసేది బీజేపీ ప్రభుత్వం అని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని ఆమె అన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను నిండా మోసం చేశారని, గ్రామాల్లో అభివృద్ధి జరిగింది అంటే.. కేవలం కేంద్రం నిధులతో తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి పైసా నిధులు రాలేదన్నారు.గత ప్రభుత్వం సర్పంచ్ లతో పనులు చేయించి, బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారనీ ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా ఆ బిల్లులు చెల్లించలేదనీ, ఇంకా అధికారుల చుట్టూ సర్పంచులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారనీ ఎద్దేవా చేశారు.స్వయాన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిధులు లేక లక్ష రూపాయల పనికూడా చేయలేక పోతున్నాం అని అంటున్నారనీ అన్నారు.అందుకే గ్రామాల అభివృద్ధికి నిధులు ఇచ్చేది మోదీ సర్కార్ అని, గ్రామాల్లో రోడ్లు గుంతలు పడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అభివృద్ధి కోసం అధికార పార్టీలోకి వెళ్ళామని ఎమ్మెల్యే అంటున్నారు, నియోజకవర్గం అభివృద్ధి కోసం అధికార పార్టీకి వెళ్లారా.. లేక సొంత ప్రయోజనాల కోసం వెళ్ళరా అనేది - మిగతా4లో..



అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

## వేపురిగేరిలో అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 6 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ నగరంలోని వేపురిగేరిలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజ శనివారం భక్తి శ్రద్ధల నడుమ అత్యంత ఘనంగా జరిగింది. ప్రాంతమంతా స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆయనకు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవలో ప్రజలు చూపుతున్న ఏకాగ్రత, నియమ నిష్ఠలు ప్రశంసనీయమని అన్నారు. మహబూబ్ నగర్‌లో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్, నాగరాజు, హన్వేశ్, గురుస్వామి, యాదయ్య గురుస్వామి, ముత్యం గురుస్వామి, రాజు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా తనిఖీలు

**సరైన ఆధారాలు చూపనందున వ్యక్తుల నుండి డబ్బులు స్వాధీనం**

**రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని పోవద్దు: ఎస్సై**

**శ్రీరంగాపూర్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద శనివారం శ్రీరంగాపూర్ పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీలు చేశారు. నర్సయ్యపల్లికి చెందిన బీరయ్య దగ్గర 1,00,000=00 రూపాయలు, చింతలపల్లికి చెందిన శేఖర్ దగ్గర 66000=00 రూపాయలు తనిఖీలో భాగంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సరైన పత్రాల ఆధారాలు చూపనందున మొత్తం 1,66000 =00 పట్టుకోవడం జరిగింది. ఈ డబ్బులను వనపర్తి డిస్ట్రిక్ట్ ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ కు ఇవ్వనైనది. శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 50వేల కంటే ఎక్కువ డబ్బులు పెట్టుకొని ప్రయాణించవద్దని, ఒకవేళ డబ్బులు పెట్టుకున్న సరైన పత్రాలు ఆధారాలు వెంటపెట్టుకొని తనిఖీలు చేసినప్పుడు చూపించాలని చెప్పడం జరిగింది.



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

# సామజిక సేవలో యువత ముందుకు రావాలి

**-అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవం**

**కల్వకుర్తి, డిసెంబర్ 06 ప్రభాతవవార్త:**యువత సామజిక సేవలో ముందుకు రావాలని, అప్పుడే దేశం పురోగాభివృద్ధి సాధిస్తుందని జాతీయ యువజన అవార్డు గ్రహిత శివ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, భారతదేశ ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ సంస్థ ఆధ్వర్యం లో శనివారం అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "యువత నాయకత్వ లక్షణాలు, దేశంలో సామాజిక సేవల వలన ఉపయోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహిత శివకుమార్ మాట్లా డుతూ ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ సంస్థలో ప్రతి ఒక్క రు ఆన్‌లైన్‌లో వాలంటీర్స్‌గా నమో దు చేసుకోవాలని, అలా చేయడం వలన యువతకు అంత ర్జాతీయ స్థాయిలో పనిచేసే అవకాశం దొరుకుతుందని తెలిపారు. చదువుతో పాటు సామజిక స్పృహ పెంచుకొని దేశ సమస్యలపై కొత్త ఆలోచనలు యువత తయారు చేయాలని, యువతకు ప్రభుత్వాలు చాలా అవకాశాలు కల్పిస్తు న్నాయని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అనంతరం కళాశాలలో ఉత్తమ విద్యార్థులకు ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ టీషర్ట్స్, డైరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి, సేవా బృందం సభ్యులు లక్షి ్మ నర్సింహా, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవం

# భారతీయ చేనేత పునరుజ్జీవనానికి ఘన సత్కారం

**ముంబైలో నీతా అంబానీ చేత ఘన్‌శ్యామ్ సరోదేకు గౌరవం**

**నారాయణ పేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** ముంబైలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారతీయ చేనేత సంప్రదాయాల పరిరక్ష ణకు విశేషంగా కృషి చేసిన నారాయణపేటకు చెందిన ప్రముఖ వస్త్ర రూపకర్త, చీరల పునరుద్ధరణ కర్త ఘన్‌శ్యామ్ సరోదేను ప్రముఖ దాత నీతా అంబానీ ఘనంగా సన్మానించారు. దేశంలోని కళా హస్తకళ రంగాల్లో అత్యంత ప్రశంసలు పొందిన వ్యక్తులలో సరోదే ఒకరు. సంప్రదాయ భారతీయ నేత పనిని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేయడంలో మరుగున పడిన పాత నేత పద్ధతులు డిజైన్లను తిరిగి వెలుగులోకి తీసుకురావడంలో ఆయన నిరంతర కృషి చేశారు. ముఖ్యంగా పైఠాని జమ్‌దాని చీరలు, కలంకారి కళ పునరుద్ధరణలో ఆయన చేసిన సేవలు భారతీయ ఫ్యాషన్ ప్రపంచంలో విశేష గుర్తింపు పొందాయి. సరోదే వద్ద కలంకారి కళలో శిక్షణ పొందిన అశ్వినీ, కళ్యాణి, వాష్ణవి కళ్యాణి ప్రస్తుతం ఆయనతో కలిసి ముంబైలోని స్వదేశ్ స్టోర్‌లో లైవ్ కలంకారి కళ ప్రదర్శిస్తున్నారు. హస్తకళను ప్రత్యక్షంగా చూపిస్తూ సంప్రదాయ కళల సౌంద ర్యాన్ని నగర ప్రజలకు చేరువ చేస్తున్నారు. భారతదేశంలో జీవించి ఉన్న హస్తకళా వారసత్వాన్ని సంరక్షి ంచి, ప్రోత్సహించాలనే లక్ష ్యంతో ఏర్పాటు చేసినది మాస్టర్స్ పెవిలియన్‌లో ఆయన పనులను ప్రదర్శిస్తూ, సరోదే సేవలకు గౌరవంగా నీతా అంబానీ ప్రత్యేక సత్కారం అందించారు. స్వదేశ్ కార్యక్రమం ఉద్దేశించిన విలువలకు ఆయన చేసిన కృషి సముచిత ప్రతిఫలంగా ఈ గుర్తింపు నిలిచింది అని నారాయణపేట ప్రజలు భావించారు.


శిక్షణ పొందిన అశ్వినీ, కళ్యాణి, వాష్ణవి కళ్యాణిలను సన్మానిస్తున్న నీతా అంబాని

# పంచాయతీ బరిలో నిలిచింది వీరే

**59 మంది సర్పంచులు, 423 వార్డు సభ్యులు పోటీ ,13 వార్డులు ఏకగ్రీవం**

**చిన్న చింతకుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను అధికారులు తెలిపారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచుకు 96 నామినేషన్లు రాగా 37 నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో 59 మంది సర్పంచులు, 174 వార్డులకు గాను 484 నామినేషన్లు రాగా 48 ఉపసంహరించుకోవడంతో 436 వార్డు సభ్యులు ఎన్నికల బరిలో నిలిచారు. వీటిలో 13 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. బండర్ పల్లి లో 4వ వార్డు, దమగ్నాపూర్ లో4,6 వార్డులు, గూడూరు లో 6వ వార్డు, సీతారాంపేట్‌లో 2,3,6,7,8 వార్డులు, పర్దీపూర్ లో 5,6 వార్డులు ఉంద్యాల లో 8,10 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. పోటీ చేసే సర్పంచు, వార్డు సభ్యులకు తెలుగు వర్ణమాల ప్రకారం గుర్తులను కేటాయించారు. నేటి నుంచి పోటీలో నిలిచే అభ్యర్థులు వారికి కేటాయించిన గుర్తులతో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**స్థానిక సంస్థల పోలింగ్ కేంద్రలను పరిశీలించిన డిఎస్పీ వెంకట్ రెడ్డి**

**కల్వకుర్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి, గుండూరు, మార్చాల గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా డిఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ, ఓటర్లు స్వేచ్ఛగా వాళ్ళ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని ఎస్ఐ మాధవ రెడ్డికి డిఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా సంఘ విద్రోహ శక్తులు ఎలాంటి దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడిన పోలీస్ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. ఆయన వెంట ఎస్సై మాధవరెడ్డి, పోలింగ్ అధికారులు పరిశీలించారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పనిచేయాలి

**నోడల్ అధికారి రమేశ్ బాబు**

**గద్వాల టౌన్ డిసెంబర్ 6, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు జోనల్ అధికారులు ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రమేష్ బాబు, డిపిఓ శ్రీకాంత్ అన్నారు. శనివారం గద్వాల ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో గ్రామపంచాయతీ మూడు విడతల ఎన్నికల్లో విధులు నిర్వహించే జోనల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి, డిపిఓ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు ఒక రోజు ముందుగానే ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులకు వారు విధులు నిర్వహించే ఆయా పోలింగ్ కేంద్రాల రూట్ ప్రకారం జోనల్ అధికారులు సహకరించాల్సి ఉంటుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో పోలింగ్ నిర్వహణకు మొత్తం 87 మంది జోనల్ అధికారులకు రూట్ల ప్రకారం బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. పోలింగ్ సందర్భంగా ఎక్కడైనా ఏమైనా సమస్యలు వస్తే , సామాగ్రి కొరత ఉంటే అక్కడి సిబ్బందికి జోనల్ అధికారులు సహకరించాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి, పోలింగ్ సామాగ్రిని రిసెప్షన్ కేంద్రంలో అప్పగించేంత వరకు ఆయా రూట్ల వారీగా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. జోనల్ అధికారులు ప్రశాంత వాతావరణంలో జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు రిటర్నింగ్, ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళ్లు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


ఉప్పునుంతలలో..


డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు


నివాళులర్పిస్తున్న గ్రామ నాయకులు

ఆత్మకూర్ డిసెంబర్ 6, ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగ స్ఫూర్తిని ప్రపంచానికే చాటిన మహానేత అంబేద్కర్ అంటూ పలువురు నాయకులు కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, స్వచ్ఛంద సంస్థల సంఘాలు ఎంఐఎం పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించడం ద్వారానే ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నారని అంబేద్కర్ ఆశయ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శక్తివంతన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు చెడు మార్గాన్ని ఎంచుకోకుండా అంబేద్కర్ స్ఫూర్తితో చదువు మరియు పోరాడు మరియు సమీకరించు అనే నినాదాలతో ముందుకు వెళ్లాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాజీ మున్సిపల్ చైర్మన్ రవికుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ లతోపాటుగా ఎమ్మార్పీఎస్ అనపర్తి జిల్లా నాయకులు అజపాగల లక్ష ్మణ్ గాలి పంపు శ్రీనివాసులు జానకి రాములు శోభన్ బాబు, దండు శ్రీనివాసులు అజపాగ మాసన్న తదితరులతో పాటుగా పలురు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి**

**అమరచింత డిసెంబర్ 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం అమరచింత మండల కేంద్రంలోని బస్టాండ్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆర్ ఎన్ రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, ఎస్ అజయ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా కార్యదర్శి అమరచింత విజయ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ జాతీయ మాలల ఐక్యవేదిక అమరచింత మండల అధ్యక్షులు రామ్మూర్తి, కేశం వెంకటస్వామి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లే దేశంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన హక్కులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమము డివైఎఫ్ఐ, జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, విజయ్, అరుణ్ కుమార్, సిపిఐ నాయకులు, భాస్కర్ రవీందర్ శ్యాంసుందర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్రహం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**రాజ్యాంగం వల్లే సమాజంలో మౌలిక మార్పులు**

**వనపర్తి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** రాజ్యాంగం లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు అవకాశాల వల్లే దేశంలోని పేద ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు వస్తున్నాయని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ 69వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసమానతలు, అస్పృశ్యత కుల మతాల తారతమ్యం లేని సమాజం అంబేద్కర్ ఆశయం అన్నారు. ఆ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం అన్ని వర్గాలకు సమానం గా అవకాశాలు, హక్కులు కల్పించారన్నారు. హక్కులు అవకాశాలను ప్రజలు ఉపయోగించుకొని ఎదగాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సురేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ, కాంతమ్మ, పానగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ సహాయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**

**ఉప్పునుంతల, డిసెంబరు 6 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాత రాజ్యాంగ ప్రధాత డా. బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల అంబేద్కర్ యువజన సంఘం గ్రామ సంఘం అధ్యక్షుడు పాత్కుల కురుమయ్య, మండలాధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష ్మయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, బిజెపి మండలాధ్యక్షులు తోల మహేష్ యాదవ్, డిఎస్‌పి మండల అధ్యక్షులు బొల్లె శ్రీధర్, ఎస్సీ సెల్ మండల నాయకులు చింతగల శ్రీనివాసులు, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పాత్కుల రామచంద్రయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మద్దె తిరుపతయ్య గౌడ్, ఐఎన్‌టి యుసి మండల అధ్యక్షులు మేకల రామచంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడమోని భాస్కర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాందాసు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి**

**దామరగిద్ద, డిసెంబరు 6 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జోషి మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ, ఆయన ఆలోచనలు యువతలో మరింతగా వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు**

**నారాయణ పేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహనీయుని సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొక్కు శంకర్, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, జోగిని వ్యతిరేక పోరాట సమితి హాజమ్మ, కొండన్ గోపాల్ తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు. డా.అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాక, ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సామాజిక సంస్కర్త అని వారు పేర్కొన్నారు కులవివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని నేతలు అన్నారు. స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశాభివృద్ధికి నిలకడైన పునాది వేసిన మహనీయుడు అని గుర్తుచేశారు. 1990లో భారత రత్న పురస్కారం మరణానంతరం ప్రకటించబడటం ఆయన సేవలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ కార్యదర్శి కొండన్ భరత్, మాజీ అధ్యక్షుడు ఆర్. హనుమంతు, దశరథ్, సామాజిక కార్యకర్త నారాయణ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేష్ రెడ్డి, ఎంఐఎం మాజీ అధ్యక్షుడు మునీర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎం. భరత్, బీఎస్పీ మండల ఇంచార్జ్ కొక్కు గౌతమ్ పాల్గొనటం జరిగింది. కాంగ్రెస్ టౌన్ నాయకుడు కొక్కు లింగం, టిఆర్ఎస్ నేత శివారెడ్డి ఇతరులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంబేద్కర్ సంఘానికి చెందిన కొక్కు నర్సిములు, తిమ్మప్ప, ఆర్.ఆంజనేయులు, కొక్కు మల్లేష్ తదితర యువకులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడుదాం**

**చిన్న చింతకుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలపై ప్రతి ఒక్కరు పోరాడాలని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కార్యదర్శి కె. గణేష్ పిలుపునిచ్చారు. శనివారం డా. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నెల్లికొండి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు వచ్చిన నేపథ్యంలో మన గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్న స్థానిక ఎన్నికల్లో గెలుపు ఓటమిలో సహజమని వాటిని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఘర్షణలకు అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా గెలిచిన అభ్యర్థితో మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కె. వెంకటేష్, కృష్ణ కుమార్ రెడ్డి, చిన్న వెంకటన్న గౌడ్, జి.శంసన్, పెద్దింటి రమేష్, చిన్న కుమార్, బి.యాదయ్య, దాసరి చిట్టన్న, దానం వెంకటేష్, బొజ్జ రమేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగక నిర్భయంగా ఓటేయండి

**- జిల్లా ఎస్పి డి జానకి ఐపిఎస్**

**- భూత్పూర్ మండలంలోని పోతులమడుగు, అన్నాసాగర్, తాటికొండ జీపీలను సందర్శించిన ఎస్పీ**

**భూత్పూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్లయిన ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ ధరావత్ జానకి ఐపీఎస్ సూచించారు. గ్రామ పంచా యతీ ఎన్నికల సందర్భంగా మూడో దశ సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నిక కోసం జరిగే భూత్పూర్ మండలంల పోతులమడుగు, అన్నాసాగర్, తాటికొండ గ్రామాల ను ఎస్పీ సందర్శించి ఇక్కడి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన అభ్యర్థి, పార్టీనాయ కులు బలవంతంతో ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మద్యం పంపిణీ, డబ్బులు ఇవ్వడం, అభ్యర్థుల మధ్య వాగ్వాదాలు, జట్లు, జట్లుగా, గుంపులు గుంపులుగా తిరగడం, సోషల్ మీడియాలో పుకార్లు రెచ్చగొట్టే పోస్ట్‌లాంటి చట్టపరమైన నేరాలకు పాల్పడితే పోలీసులకు తెల పాలని అన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక నిఘా, పహా రా బృందాలు, షీటీంలు ఎల్లవేళలా తమ సేవల్ని కొనసాగించేం దుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నికల సమయాలలో ఎవరైనా వేధింపులు, ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే పోలీసులకు సమాచా రమివ్వాలని సూచించారు. అభ్యర్థులు, ప్రచార కార్యకర్తలు అనుమతుల్లో పేర్కొన్న విధంగా ప్రచారాలు చేయాలని ఎస్పీ సూచించారు. ఓటర్లపై వత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటివి పూర్తిగా నిషేదమని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించా లని, నిబంధనలు ఉల్లఘిస్తే కేసులు నమోదు చేస్తామని, బైండోవర్లు, క్రిమినల్ చర్యలు, అభ్యర్థిత్వం రద్దు వంటి చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చ రించారు. ఎన్నికలు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు ఓటర్లయిన ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీ డి జానకి వెంట భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎంపీడీఓ ఉమాదేవి, భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.


తాటికొండ గ్రామపంచాయతీ వద్ద అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ జానకి


పోతులమడుగులో అభ్యర్థులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జానకి


అన్నాసాగర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

# పంచాయతీలో ..కుదిరిన పొత్తు

**చిన్నచింతకుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎన్నికల పొత్తు కుదిరింది. మండలంలో ఇరు పార్టీలు తమ బలాబలాలను అనుగుణంగా తమ అభ్యర్థులను నిలిపారు. మండలంలో బిజెపి మద్దతుదారులు సర్పంచ్‌గా తొమ్మిది గ్రామపంచాయతీలో పోటీ చేస్తున్నారు. అమ్మాపూర్, బండర్‌పల్లి, లాల్‌కోట, గూడూరు, కురుమూర్తి, నెల్లికొండి, పల్ల మర్రి, ఉంద్యాల, మద్దూరు, గ్రామాలలో పోటీలో దిగారు. చిన్నచింతకుంట, పర్దిపూర్ గ్రామ సర్పంచులుగా బిఆర్ఎస్ మద్దతు తో బిజెపి మద్దతుదారులు పోటీకి నిలిచారు. ఎదులాపూర్, దమగ్నాపూర్, చిన్న వడ్డెమాన్‌లలో బీజేపీ మద్దతుతో బిఆర్ఎస్ మద్దతుదారులు సర్పంచ్‌గా పోటీగా నిలిచారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో బిజెపి అత్యధికంగా 11చోట్ల సర్పంచ్‌గా పోటీగా దిగిందని పార్టీ నాయకులు నంబిరాజు, కురువ రమేష్, వెంకటేశ్వర రెడ్డి లు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గద్వాలటౌన్ ,డిసెంబర్6, ప్రభాతవార్త:** గద్వాలనియోజకవర్గం గట్టు మండలం కేంద్రం అంబేద్కర్ చౌక్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రామకృష్ణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు కురుమన్న, సంతోష్, రాజప్ప గౌడ్, వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల ప్రచార జోరు

●గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నవాబుపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థుల ప్రచారాల జోరు అధిక సంఖ్యలో పెరిగింది. పల్లెల్లో పంచాయతీ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. ఇంటింటికి వెళ్తూ అభ్యర్థులు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచార పర్వంలో సామాజిక మాధ్యమాలనూ జోరుగా వినియోగిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి విడతలో ఈనెల 11న జరిగే ఎన్నికలకు అధికార పార్టీ అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. దీంతో తొలి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో ప్రచారం ఊపందుకుంది. మండల పరిధిలోని కూచూరు గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అయిన తానెం శైలజా సుధాకర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థి వెంట అధిక సంఖ్యలో నాయకులు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నిస్సందేహంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తానెం శైలజ సుధాకర్లు సర్పంచ్ గా గెలవడం ఖాయమని నాయకులు వారి ధీమా వ్యక్తపరుస్తున్నారు. గ్రామాల్లో అభ్యర్థులు తమతమ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలతో పాటు స్నేహితులను వెంటేసుకుని ప్రతి ఇంటిని చుట్టేస్తున్నారు. మరికొందరు అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో అభ్యర్థులు డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ముమ్మరం చేశారు. అలాగే సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచార మోత మోగిస్తున్నారు. అభ్యర్థులంతా వివిధ సామాజిక మాధ్యమాల్లో తాము చేయనున్న అభివృద్ధి గురించి గొప్పగా చెప్పుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

## శబరి పీఠం సన్నిధానంలో ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సన్మానం



**నారాయణ పేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో శబరి యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం పేట ఆర్టీసీ డిపో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు డిపో మేనేజర్ పి.లావణ్య తెలిపారు. శబరి పీఠం సన్నిధానంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆమెను గురు స్వాములు శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, శబరియాత్ర కోసం పేట డిపో నుండి ప్రత్యేక ప్యాకేజీ రూపంలో బస్సులను నడుపుతున్నామని, భక్తులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ఆర్టీసీ తమ వంతు సేవలను సమర్పిస్తున్నదన్నారు. ప్యాకేజీ వివరాలను అక్కడికి విచ్చేసిన అయ్యప్ప భక్తులకు ఆమె విపులంగా తెలియజేశారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ వీణ ఆధ్వర్యంలో సుమారు 200మంది స్వాములకు అన్నదానం నిర్వహించడం విశేషం. భక్తి భావంతో సాగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ శ్రీనివాస్, డిపో సూపరింటెండెంట్ నరేందర్, కె. ఆంజనేయులు, గురు స్వాములు అప్పి, కాకర్ల భీమయ్య, జెంగిటి వెంకటేష్, శంకర్‌రెడ్డి, బాబు శంకర్, బీజేపీ నాయకులు సిద్ది వెంకట్రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్



రాజును పరామర్శిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గోరటి రాజు తన వ్యవసాయ పొలంలో పాముకాటుకు గురై మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి చికిత్స పొందుతున్న రాజును పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, కుడుముల శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, సంజీవ, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, శ్రీనివాస్, రవికుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అల్వాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఉంచుతాం



అల్వాల గ్రామంలో జోరుగా ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**పెద్దమందడి, డిసెంబరు6 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాజమహేందర్‌రెడ్డి అన్నారు. గ్రామంలోని శనివారం గ్రామ లోని ప్రజలు ఆడపడుచులు మహిళలు యువకులు ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలోనే మన అల్వాల గ్రామం అభివృద్ధి చెందిందని వారన్నారు. ఇంకా మన గ్రామం అభివృద్ధి పథంలో ఉండేం దుకు గ్రామప్రజలు, ఆడపడుచులు, మహిళలు, యువకులు కలిసికట్టుగా పనిచేసి సర్పంచ్ అభ్యర్థిగా రాజమహేందర్‌రెడ్డిని ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా కూడా అభివృద్ధి శూన్యమని అన్నారు. మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**పెద్దమందడి, డిసెంబరు6 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ స్కూల్ తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మూడవత్ రెడ్యా నాయక్, చంద్రు నాయక్, గోవింద్ నాయక్, రమేష్ నాయక్, హనుమంత్ నాయక్ దాదాపు పదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా గులాబీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మద్దూరు-కొత్తపల్లి మండల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగం

**మద్దూరు, డిసెంబరు6 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు-కొత్తపల్లి మండల పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగుల కోసం మద్దూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో, కొత్తపల్లి మండలం నిర్జింత జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సెంటర్‌లో శనివారం ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీడీవో రామన్న, కృష్ణారావు, విధుల్లో నిమగ్నమైన ఉద్యోగులకోసం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్నిఅందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని మిగతా ప్రభుత్వ ఉద్యోగులు ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని సూచించారు.

## ఓటుకు నోటు తరహాలోనే పంచాయతీల ఏకగ్రీవాలు

● మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**ఆత్మకూర్ డిసెంబర్6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో ఓటుకు నోటు ద్వారా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కొనుగోలు చేసిన తరహాలోనే మక్తల్ నియోజకవర్గంలో ప్రస్తుత గ్రామపంచాయతీలు ఎన్నికలకు సంబంధించి ఏకగ్రీవాలు కొనసాగుతున్నాయని మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. శనివారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ స్వగృహంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లోని ఉమ్మడి ఆత్మకూరు మండలంలో టిఆర్ఎస్ నాయక లోను బెదిరింపులకు గురి చేయడమే కాకుండా ప్రలోభాలకు గురి చేస్తూ రాష్ట్రమంత్రి ఏకపక్ష నిర్ణయాలద్వారా ఏకగ్రీవాలుచేసుకుంటున్నారని ప్రజాస్వామ్యంలో ఇలాంటి పద్ధతి మంచిది కాదని ఆయన హితోపలికారు. గ్రామాల అభివృద్ధి పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించి పదవులను కాపాడుకునే నాయకులు పేద ప్రజలకు సేవ ఎలా చేయగలుగుతారని ఉమ్మడి జిల్లాలో జూపల్లి కృష్ణారావు మరియు మంత్రి వాకిటి శ్రీహరి ఇరువురు ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి తేవాల్సింది పోయి గ్రామాలలో సర్పంచ్ పదవులను పెద్ద మొత్తంలో డబ్బులకు విక్రయించుకోవడంఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రధానంగాఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల మరియు ఆరేపల్లి, గుంటిపల్లి తదితర గ్రామాలలో బహిరంగ వేలం ద్వారా పదవులను దక్కించుకోవడంపై ప్రత్యేక విచారణ జరిపి సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని ఆయన అధికారులకు సూచించడమే కాకుండా రాష్ట్రానికి ప్రాతినిధ్యంవహిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని సైతం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేశలింగం, మంద రామకృష్ణ, కోటేశ్వర్, పిఎసిఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూర్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జానకి రాములు, నాయకులు కొత్త బోయ శేఖర్, గాయత్రి శ్రీనివాసులు, టిఆర్ఎస్వి మక్తల్ నియోజకవర్గ నాయకులు రియాజ్ అలీ తదితరులతో పాటుగా పలువు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**శ్రీరంగాపూర్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) శ్రీరంగాపూర్ మండలంలో శనివారం మండల మహాసభ మండల అధ్యక్షులు కురుమన్న అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్ హాజరై ప్రసంగిస్తూ 2010 కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబుల్ టెస్ట్ (టెట్) నుండి మినహాయించాలని, పెండింగ్ డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రూల్స్ రూపొందించి జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్, ఎంఈఓ, డివైఈఓపోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సూచించారు. బోధన పర్యవేక్షణ కోసం ఉపాధ్యాయులతో ఏర్పాటుచేసిన పర్యవేక్షణ టీంలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఇన్కమ్ టాక్స్ స్లాబు పరిధి 8 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. పూర్వ ప్రాథమిక సెక్షన్స్ ప్రారంభించిన పాఠశాలలకు ఇన్స్ట్రక్టర్లను ఇవ్వాలని, వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో జరిగే డిప్యూటేషన్లను రద్దుచేసి విద్యార్థుల సంఖ్య పెరిగిన పాఠశాలలకు అకాడమిక్ ఇన్స్పెక్టర్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తిమ్మప్ప, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. శ్రీరంగాపూర్ మండలం టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు గౌరవ సలహాదారులు ఎన్. శివశంకర్, గౌరవ అధ్యక్షులు కె. కురుమన్న, అధ్యక్షులు వి.చిన్నస్వామి, ఉపాధ్యక్షులు నస్రీన్ బేగం, శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, కోశాధికారి సి.రమేష్, మండలకార్యదర్శులు జి.ఆంజనేయులు, బి.నరసింహ, ఎస్ శ్రీనివాసులు, డి.వెంకటరమణ, పి.హుస్సేన్ మియా, బుచ్చమ్మ, వి.సురేష్ బాబు, ఎం.శ్రీనివాసులు, శ్రీ నవీన్ ఎన్నుకోగా, కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షులు ఎం.నరసింహ, ఎఫ్ఎంఎఫ్ కన్వీనర్ సి.రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అత్యవసర సమయంలో హోంగార్డుల పాత్ర అపారమైనది

●నారాయణపేట జిల్లా ఎస్పీ డా. వినీత్



హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్పీ

**నారాయణపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ డా. వినీత్ హోం గార్డుల సేవలను అభినందిస్తూ అత్యవసర సేవల్లో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హోం గార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరేడ్ అనంతరం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఎస్పీ హోం గార్డులతో సాదర పూర్వకంగా చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో హోం గార్డులు పోలీస్ శాఖకు భుజం తట్టి నిలుస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. నేరాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, అత్యవసర సేవలందించడంలో హోం గార్డుల పాత్ర మరపురానిదని పేర్కొన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న వారికి శాఖ తరఫున అభినందనలు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన హోం గార్డులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. హోం గార్డుల మధ్య నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఎస్సై మద్దయ్య, ఆర్ఎస్ఐ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడామైదానంలో మందు సీసాల పరుగులు!

● మనిపల్లిలో క్రీడా మైదానమే మందుబాబుల స్వర్గధామం




క్రీడామైదానంలో మందు సీసాలు

**ధన్వాడ, డిసెంబరు 6 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం మందిపల్లి గ్రామం ఇక్కడి క్రీడా మైదానం చిన్నపిల్లలు పరుగులు తీసే స్థలం కావాలి.. యువ క్రీడాకారులు చెమటోడ్చే స్థలం కావాలి. కాని, అధికారుల నిరక్ష్యంతో అది ఇప్పుడు మద్యం బాటిళ్లు పగులగొట్టే రాత్రి దందాల కేంద్రంగా మారిపోయింది. చలిమంటల దగ్గర చేరి మద్యం తాగుతూ అల్లరి చేసే గుర్తుతెలియని వ్యక్తులు గ్రౌండ్‌ను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేశారు. ఉదయం అయ్యేసరికి మైదానం అంతా పగిలిన సీసాలు, మద్యం వాసన, చుట్టూ చెత్త ఇదే పిల్లల ఆట మైదానమా? చిన్నపిల్లలు అడుగుపెట్టలేని గ్రౌండ్, క్రీడాకారులు సాధన చేయలేని పరిస్థితిలో ఉందని గ్రామ ప్రజలు ఆగ్రహంతో ఉడికిపోతున్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక పోలీసులు, పంచాయతీ అధికారులు మాత్రం కళ్లుమూసుకున్నట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళ గస్తీ పెంచి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్‌ను శుభ్రపరిచి, లైట్లు ఏర్పాటు చేసి క్రీడాకారుల కోసం భద్రత కల్పించి గ్రౌండ్‌ను క్రీడాకారులకు తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు.

## ఆలూరు గ్రామ ప్రజల త్యాగం మరువలేనిది

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల టౌన్ డిసెంబర్6, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గట్టు మండల పరిది లోని మాచర్ల, ఆలూరు, వాయల కుంట తండా గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గం లోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నేను బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గట్టు మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందనీ, ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సి.సిరోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్, పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయలు, ముస్లింలకు మసీదులు, క్రిస్టియన్లకు చర్చికమిటీ హాల్ లను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాని తో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందనీ, ప్రభుత్వ అమలుపరిచిన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, మాజీ సర్పంచ్ సిద్ధి రామప్ప, నాయకులు కురుమన్న, ఆలీ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజ గౌడ్, తిమ్మప్ప, మేస్త్రీతిమ్మప్ప, మహమూద్, ఆనంద్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

డిపిఎం రామ్మూర్తి



ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీస్తున్న డిపిఎం

**చిన్న చింతకుంట, డిసెంబరు6 ప్రభాతవార్త:** వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులకు ఇబ్బందులు కలగకుండా, ధాన్యం తడవకుండా చూసుకోవాలని డిపిఎం రామ్మూర్తి, మండల ఏపీఎం నాగమణికి సూచించారు. శనివారం సాయంత్రం ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని 12,030 క్వింటాళ్ల ధాన్యం ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసినట్లు రైతులకు ధాన్యం నగదును వారి బ్యాంక్ ఖాతాలో ఆలస్యం లేకుండా జమ చేస్తున్నామని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని ఆకాశం మేఘాలతో ఉన్నందున ధాన్యం సరైన మ్యాచ్ రావడం లేదని కొంత ఆలస్యమవుతుందని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్‌లో రైతులకు ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు ఉన్నాయని వర్షం వస్తే వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు రికార్డులను సరి చూసుకోవాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. వీరి వెంట రైతులు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల పరిశీలన పూర్తి

● జిల్లా సహాయ ఎన్నికల అధికారి వరుణ్ తేజ

**ఉప్పునుంతల, డిసెంబరు6 ప్రభాతవార్త:** మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా 27 గ్రామపంచాయతీ సర్పంచులకు 162 నామినేషన్‌లు స్వీకరించారు. అదేవిధంగా 222 వార్డుసభ్యులకు 540నామినేషన్లు అధికారులు స్వీకరించగా శనివారం మండలంలో నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఆర్‌ఓలు, ఎఆర్‌ఓలు సరియైన పత్రాలు దాఖలు చేయని కొంత మంది వార్డు మెంబర్లు, సర్పంచుల అభ్యర్థుల దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆర్‌ఓలు, ఎఆర్‌ఓలు తిరస్కరణకు గురైనట్లు జిల్లా సహాయఎన్నికల అధికారి వరుణ్‌తేజ తెలిపారు. మండలంలో 27 గ్రామ పంచాయతీల గాను సర్పంచ్ అభ్యర్థులు 163 స్వీకరించగా, 163మంది సర్పంచు అభ్యర్థుల దరఖాస్తులను అనుమతించినట్లు తెలిపారు. అదేవిధంగా 222 వార్డు మెంబర్లకు 542 వార్డులకు నామినేషన్లు స్వీకరించగా, 542వార్డు సభ్యులు అర్హులుగా గుర్తించినట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి వరుణ్ తేజ తెలిపారు. పరిశీలన కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, ఎంపిడిఓ వరుణ్ తేజ, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్‌ఓలు వెంకటయ్య, మల్లారెడ్డి, సాయికృష్ణ, మహేష్, ఆంజనేయులు, వెంకటయ్య, శంకర్, తహసిల్దార్‌లు, పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామికి వెండి వస్తువులు వితరణ

**మల్దకల్ డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తాటికుంట గ్రామానికి చెందిన పారిజాతమ్మ వెంకటేష్ వారి కుమారుడు సంతోష్ మాన్విక 250 గ్రాముల వెండి చెంబు, గ్లాసు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద వారిని సన్మానించారు.

## బిజ్వారం గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**మల్దకల్ డిసెంబర్6, ప్రభాతవార్త:** మల్దకల్ మండలం బిజ్వారం గ్రామం లో స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి సతీమణి వై.శైలజారెడ్డిని సర్పంచ్‌గా బిజ్వారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకొని రికార్డ్‌సృష్టించి తెలుగురాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు. ఇప్పటి వరకు సర్పంచ్ అభ్యర్థి వై.శైలజారెడ్డి నుండి ఎలాంటివేలం పాటలేకుండా, డబ్బుని, మందుని పంచనివ్వకుండ ఐక్యమత్యంతో వై.శైలజారెడ్డిని సర్పంచ్‌గా ఎన్నుకొని ఆదర్శంగా నిలిచారు. బిజ్వారం గ్రామ ప్రజలు. గ్రామ ప్రజల ఐకమ త్యానికి మరెన్నో గ్రామాల ప్రజలు ఫిదాఅవుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఇదంతాకూడా సీనియర్ నాయకులు వై.శ్రీనివాసరెడ్డి సతీమణి శైలజారెడ్డి మంచితనానికిమానవత హృదయాన్ని గుర్తించి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామ ప్రజలు తెలుపు తున్నారు. అదేవిధంగా బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతారనే నమ్మకం ఉన్నదని అన్నారు. నూతన సర్పంచ్ వై.శైలజారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి వేలంపాటలేకుండా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజ్వారంగ్రామ ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాద ములు తెలిపారు. బిజ్వారం గ్రామ ప్రజలు మాపై పెంచుకున్న నమ్మకానికి వమ్ము చేయకుండా చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలుగా కృషి చేస్తామని తెలిపారు.

## మూడవ దశ గ్రామపంచాయతీ నామినేషన్లలో భారీ స్పందన

**నారాయణపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో మూడోదశ గ్రామపంచాయతీ నామినేషన్లు మొత్తం 3,065 నామినేషన్లు వేశారు. ఈ ప్రక్రియలో జిల్లాలోని ఐదు మండలాలు కృష్ణ, మగనూరు, మక్తల్, నర్వ మరియు ఉట్కూరు పరిధిలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పెద్దఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు ఎన్నికల అధికారులు విడుదల చేసిన వివరాల ప్రకారం మొత్తం 110 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు 771 నామినేషన్లు స్వీకరించ బడగా, 994 వార్డులకు 2,294 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం కలిపి 3,065 నామినేషన్లునమోదయ్యాయి. మక్తల్ మండలం సర్పంచ్, వార్డు సభ్యుల రెండు విభాగాల్లోను అత్యధిక నామినేషన్లను నమోదు చేయడం విశేషం. ఈ మండలంలో మాత్రమే 283 సర్పంచ్ నామినేషన్లు, 754 వార్డు నామినేషన్లు దాఖలయ్యాయి. తదుపరి స్థానాల్లో నర్వ, మగనూరు, ఉట్కూర్, కృష్ణ మండలాలు నిలిచాయి చివరి రోజు న అత్యధికంగా నామినేషన్లు దాఖలవడంతో పోలింగ్ ప్రక్రియ ఉత్సాహభరితంగా సాగింది. సర్పంచ్ పదవికి ఒకేరోజే 492, వార్డు స్థానాలకు 1,640 నామినేషన్లు ఒక్కరోజులో స్వీకరించడం జిల్లాలో ఎన్నికల వేడి మొదలైనట్లుగాఉంది. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తదితర ప్రక్రియలు నిర్వహించనున్నారు.

## మంగంపేట గ్రామపంచాయతీ ఏకీగ్రీవం

**మల్దకల్ డిసెంబర్ 6, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మంగంపేట గ్రామపంచా యతీ ఏకాగ్రీవం తీర్మానించిన గ్రామ ప్రజలు, యువత, గ్రామ పెద్దల సమక్షంలో సమ్మతితో గ్రామ అభివృద్ధికై ఏకాగ్రీవం తీర్మానం చేయడం జరిగింది. 8 మంది వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ ఏకగ్రీవ తీర్మానంలో గ్రామసెక్రెటరీ గాయత్రి, ఫేస్ టు రిటర్నింగ్ ఆఫీసర్ దావీద్, తదితరులు ఉన్నారు.

## రామమ్మపేట గ్రామ సర్పంచ్‌గా పద్మమ్మ ఏకగ్రీవం



గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మ

**పెబ్బేర్, డిసెంబరు6 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం రామమ్మపేట గ్రామ ప్రజలు నాయకుల సహకారంతో గ్రామం నుంచి ఎస్సీ మహిళా రిజర్వు కావడంతో పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పద్మ మాట్లాడుతూ గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ప్రజలందరికీ అలాగే వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని సిసి రోడ్లు, డ్రైనేజీ, బీటీ రోడ్డు, గ్రామానికి బస్సు సౌకర్యం, రేషన్‌షాపు అభివృద్ధి చేసుకుంటామని తెలియజేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవమైన దంపతులకు సన్మానం



**మద్దూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త:** మద్దూరు మండలం మోమినాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గుళ్ళరవి, ఆయన భార్య గుళ్ళ శ్రీదేవి, ఏకగ్రీవంగా ఎన్ను కోబడిన సందర్భంగా గ్రామంలో శనివారం నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకట్‌రాములు ముదిరాజ్, పటేల్ శ్రీను ముదిరాజ్, గ్రామస్తుల సమక్షంలో గుళ్ళ రవి- గుళ్ళ శ్రీదేవి, దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. అవకాశం ఇచ్చిన ప్రజల విశ్వాసానికి తమ దంపతులు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధి పట్ల సంకల్పంతో పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్ర మంలో.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, ఎడ్ల కృష్ణయ్య, పాండు రంగ రెడ్డి, బుచ్చి రెడ్డి, మహిళా మోర్చా పద్మ వేణి, హరికృష్ణ, శ్రీరాములు, మిట్టమీది నాగరాజు, కరుణాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

**మక్తల్ టౌన్, డిసెంబరు6 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక మక్తల్ పట్టణంలోనే అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘంఅధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కెఎన్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, టీవీవి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, అంబేద్కర్‌సంగం సలహాదారులు పోలప్ప,ఆర్టిఐ నాయకులు నారాయణ, డిటిఎఫ్ జిల్లా నాయకులు పరంధాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, పెద్ద అంజప్ప,జుట్ల అంజప్ప,రాములు కొలిమి, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ నాయకులు అఫ్రోజ్, మాజీ అధ్యక్షులబీఎస్పీ కోరి మారెప్ప,న్యాయవాది దత్తాత్రేయ, మాజీ కౌన్సిలర్స్ మొగులప్ప, హన్మంతు, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షులు బ్యాగరి సురేష్, అంబేద్కర్ యువజన సంఘం ఉప్పరపల్లి అధ్యక్షులు బాలకృష్ణయ్య,భైరంపల్లి అంబేద్కర్ సంగం నాయకులు రవి, ఖానాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు రామలింగప్ప,అంజి,అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, టీచర్ నాగేష్,క్రాంతి,అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి బ్యాగరి,తల్వార్ నరేష్, సురేష్, గురు,వెంకటేష్, భాను,శివ,రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

**దేవరకద్ర,డిసెంబరు 6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, కౌకుంట్ల నాయకులు కిష్టన్న, శేఖర్ రెడ్డి, కేబీఆర్‌గౌడ్, అబ్దుల్ జాంగిర్, శివకుమార్, గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్,డిసెంబర్6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ బాబా సాహెబ్ భీంరావ్ అంబేద్కర్ 70వ వర్థంతిని శనివారం భూత్పూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ చౌరస్తలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బోరింగ్ నర్సింహులుతో పాటు ఇతర సభ్యులు గడ్డం ఎల్లప్ప,గడ్డం యాదయ్య,మునయ్య,మల్లేష్,జగన్, మండి ఆటో వెంకటయ్యతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు నాయకులు మశ్చేందర్, మల్లేష్, కెంద్యాల నరేందర్,అఫ్రోజ్,మట్టి ఆనంద్ పాల్గొన్నారు.

**నర్వ, డిసెంబరు 6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీంరావు రాంజీ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయి కోడ్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆధ్వర్యంలోశనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, ఆయన చిత్రపటాలకు,పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ సంఘంనాయకులు మ్యాతరి గోపాల్, ఏసేప్, కె.హన్మంతు,ఆజప్ప,యం రాములు, బాలప్ప, నాగన్న, కె. చింటూ తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త:** కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని దళిత బహుజన రాష్ట్ర నాయకులు మంగివిజయ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాల సాధనకు పునరంకితమవుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాములు, మాజీ సర్పంచ్ అంతటి రాజేందర్ గౌడ్, కరిగల్ల దశరథం, బాలస్వామి, సుదర్శన్, అల్లోజీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శనివారం ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. డా బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది.కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గ్రామ ఎస్సి ఫెడరేషన్ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రామాలను అభివృద్ధి పరిచింది కేంద్ర ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు తెలుసనీ, ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో వారికి తగిన గుణాపాఠం చెబుతున్నారని అన్నారు. గతంలో ఉన్నది అధికార పార్టీనే కదా, అప్పుడు చేసిన అభివృద్ధి ఏంటి అని ప్రశ్నించారు. మేము ప్రారంభించిన నెట్టెంపాడు, గట్టు లిఫ్ట్ లను రెండు టర్మ్‌లు అయిన పూర్తి చేయలేదనీ,,గట్టు లిఫ్ట్ పూర్తి కావాలంటే ఇంకా సమయం తీసుకోవడం చేతకాని తనానికి నిదర్శనం అన్నారు.జూరాల ప్రాజెక్టుకు భవిష్యత్‌లో నష్టం జరిగితే సీఎం బాధ్యత వహించాలి. జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ బ్రిడ్జి వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ విజ్ఞప్తి చేస్తున్నానీ,గ్రామ పంచా యతీల అభివృద్ధి జరగాలంటే బీజేపీ మద్దతుదారులను గెలిపిస్తే, ఆయా గ్రామాల అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తాననీ అన్నారు.గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమనీ, గ్రామల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శిశ్యామ్ రావ్,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు శివారెడ్డి, రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు సర్పంచులు ఏకగ్రీవాలు


ఏకగ్రీవంగా ఎన్నికైన కౌకుంట్ల మండలం పేరూరు, వెంకంపల్లి సర్పంచులు


దేవరకద్ర మండలంలోని నార్లోని కుంట, బస్వాపూర్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు

**దేవరకద్ర, డిసెంబరు 6 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్లు భారీగా నమోదు అవ్వగా... మరోవైపు ఏకగ్రీవాలు కూడా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల ఒక్కరే నామినేషన్ వేయడం, మరికొన్ని చోట్ల నామినేషన్ ఉపసంహరించుకోవడం,గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా ఉండడంతో ఏకగ్రీవాలు అయ్యాయి. దేవరకద్ర, కౌకుంట్ల, మండలాల్లో నాలుగు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దేవరకద్ర మండల పరిధిలోని నర్లోనికుంట్ల, బస్వాపూర్, సర్పంచ్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్లోని కుంట్ల సర్పంచ్‌గా జయమ్మ, ఉప సర్పంచ్‌గా గౌని లక్ష్మీ దేవమ్మ రామ్ రెడ్డి, బస్వాపూర్ సర్పంచ్‌గా నవనిత శేఖర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా కౌకుంట్ల మండలపరిధిలోని పేరూరు గ్రామ సర్పంచ్‌గాకే.శృతి అరవింద్‌రెడ్డి, ఉపసర్పంచ్‌గా బండారి గొల్ల రాములు, వెంకంపల్లి గ్రామ సర్పంచ్‌గా అలసంప్రీతి, ఉపసర్పంచ్‌గా ఆల శ్రీనివాస్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఆయా గ్రామాలకు ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలియజేశారు.ఈసందర్భంగా నాలుగు గ్రామాల అన్ని పార్టీల నాయకులు,గ్రామస్తులు,ఏకగ్రీవానికి కృషిచేసి ఐక్యతను చాటుకున్నారు. అనంతరం పేరూరు, వెంకంపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లను,ఉప సర్పంచ్‌లను, వార్డ్ మెంబర్లను టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బుడ్డమర్రి తండా పంచాయతీ ఏకగ్రీవం

**అనిత విజయ్ సర్పంచ్, ఉపసర్పంచ్‌గా భాస్కర్**


సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అనిత విజయ్

**ధన్వాడ, డిసెంబరు 6 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని బుడ్డమర్రి తండా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈసారి ప్రజాస్వామ్యానికి మంచి ఉదాహరణగా నిలిచాయి. గ్రామ ప్రజల సమన్వయం, ఐక్యతతో పంచాయతీ పూర్తిగా ఏకగ్రీవంగా ఎంపికైంది. గ్రామానికి చెందిన అనిత విజయ్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపిక కాగా, ఆమెతో పాటు భాస్కర్ ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపెద్దలు, ప్రజాప్రతి నిధులు, యువత కలిసి తీసుకున్న ఈ ఏకగ్రీవ నిర్ణయం గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తోంది. కొత్తగాఎన్నికైన సర్పంచ్ అనితవిజయ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబె ట్టుకుంటాను. బుడ్డమర్రి తండా అభివృద్ధి మా మొదటి లక్ష్యం" అని తెలిపారు. ఉపసర్పంచ్ భాస్కర్ కూడా గ్రామంలో సదుపాయాల పెంపు, ప్రజా సేవలు, గ్రామ శుభ్రత ప్రతిఅంశంలో ముందడుగు వేస్తాం" అని అన్నారు.గ్రామస్తులలో సరికొత్త నాయకత్వం గ్రామానికి మంచి మార్పులు తీసుకురావాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**భూత్పూర్,డిసెంబర్ 6,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో శనివారం భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యర్తలు కాంగ్రెస్‌లో చేరారు.వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే జీఎంఆర్ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే జీఎంఆర్‌మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో గణనీయమైన అభివృద్ధి పథకాలు చేపట్టి అమలు చేస్తోందన్నారు .సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసంపలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి అభివృద్ధిని కాంక్షించి సీఎం రేవంత్‌రెడ్డి పలు బృహత్తర పథకాలు చేపట్టారన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమర్థుడైన సర్పంచి,వార్డు సభ్యులనెన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, కెంద్యాల మశ్చేందర్ ఇతర నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న దేవరకద్ర ఎస్సై బి. నాగన్న

**దేవరకద్ర,డిసెంబరు 6ప్రభాతవార్త:** సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై నాగన్న సూచించారు. శనివారం కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామంలో ఓటర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆయా పార్టీ నాయకులు తమ పార్టీ శ్రేణులకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించి, గొడవలకు తావు లేకుండా చూడాలని, గొడవలకు దిగి కేసు పాలుకావద్దని అన్నారు. అదేవిధంగా పోలింగ్ రోజు ఓటర్లు క్యూలో ప్రశాంతంగా నిలబడి ఓటు వేయాలని, పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్లు తీసుకోరావడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో పుకార్లు, నకిలీవార్తలు, షేర్ చేయడంప్రమాదకరమని వారి నిఘా ఉంటుందని అన్నారు. ఏవైనా అక్రమ కార్యక్రమాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దేవరకద్ర ఎస్సై బి.నాగన్న సూచించారు. మీఓటు మీహక్కు, స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేయాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**మహబూబ్‌నగర్ క్రైం, డిసెంబర్6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, సైబర్ నేరాల అవగాహన – ఫ్రాడ్ క ఫుల్ స్టాప్" శీర్షికతో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ తన సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతంసైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. సైబర్ మోసాలు, బ్యాంక్ కాల్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ షాపింగ్ స్కామ్‌లు, సోషల్ మీడియా హ్యాకింగ్, లింక్‌లు క్లిక్ చేస్తే జరిగే మోసాల గురించి వివరించారు.తెలియని వ్యక్తులకు వ్యక్తిగతవివరాలు,బ్యాంక్ సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు.అంతేకాక, ఏదైనా మోసంజరిగిన వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తిచేశారు. ప్రజలుసైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటిస్తే చాలా వరకు నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.

## అంబేద్కర్ కృషితోనే చిన్న రాష్ట్రాలు

- ◆ మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి
- ◆ జడ్చర్లలో రాజ్యాంగ రచయితకు ఘన నివాళి



**జడ్చర్ల, డిసెంబర్ 6,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం కోసం డా.బీఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా సి లక్ష్మారెడ్డి అన్నారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. జడ్చర్ల పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికిహాజరైన ఆయన హాజరై నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మూలమన్నారు. తెలంగాణ ఏర్పాటు కూడా అంబేద్కర్ ఆనాడు రూపొందించిన రాజ్యంగం వల్లే ఏర్పాటుకు మార్గం సుగమం అయిందన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కౌన్సిలర్లు రఘురాం, శశికిరణ్, ఉమాశంకర్, నంద కిషోర్,సతీష్, నాయకులు పిట్టలమురళి, పాలాది రామ్మోహన్, కరాటే శ్రీను,విజయ్,మహేశ్,సంజీవ్, ప్రభు, అంజిబాబు, బీకేఆర్,శ్రీకాంత్, పర్మట య్య,డానిష్, వీరేశ్, టైగర్‌నర్సింహులు, కొండల్, రాజేశ్, కులసంఘాల నాయకులు, అంబేద్కర్ జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడేబల్లూర్ చెక్‌పోస్ట్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ రామ్‌లాల్

**కృష్ణ, డిసెంబరు6 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సీఐ రామ్‌లాల్, కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ లు ఎస్ఎస్టీ బృందంతో కలిసి గుడేబల్లూర్ చెక్‌పోస్ట్ వద్ద విస్తృతంగా వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, వాహనాలలో తీసుకెళుతున్న అనుమానాస్పద వస్తువులు, నగదు, మద్యం, ఆయుధాలను పూర్తిగా పరిశీలిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతేకాకుండా అధికారులు గుడేబల్లూర్ గ్రామంలోనిపోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ గ్రామంలో మొత్తం 14 పోలింగ్ బూత్‌లు ఉండగా, వాటిలో పలు కేంద్రాలు సమస్యాత్మకంగా గుర్తించబడిన నేపథ్యంలో ప్రత్యేకంగా తనిఖీలుచేయడం, భద్రతా చర్యలను పటిష్ఠ పరచడం జరిగిందని తెలిపారు. ముందస్తు పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, లైటింగ్, బారికేడింగ్, పోలీసులు బందోబస్తు వంటి అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని,ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలను సహించబోమని స్పష్టం చేశారు.

## పీడీఎస్ రైస్ పట్టివేత

**నారాయణ పేట, డిసెంబరు6 ప్రభాతవార్త:** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు. బొమ్మనపాడు గ్రామంలో బుడ్డనోళ్ల చిన్న బుడ్డప్ప ఇంటిలోఅదే గ్రామానికి చెందిన బాలప్ప పెద్ద మొత్తంలో పీడీఎస్ రైస్ నిల్వ ఉంచుతున్నాడని పక్కా సమాచారం అందడంతో రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని దాడులు నిర్వహించారు.నిల్వ ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. విచారణలో మొత్తం 10.17 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ఉన్నట్లు తేలిందనిరూరల్ ఎస్సై రాముడు తెలిపారు. బాలప్పపై డిటి పంచనామా జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పీడీఎస్ రైస్‌ను అక్రమంగా నిల్వ ఉంచినా,రవాణా చేసినా, లేదా అమ్మినా అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాముడు హెచ్చరించారు.

## విద్యుత్ శాఖ ఎస్ఇని కలిసిన బీజేపీ నాయకులు

**నారాయణపేట, డిసెంబరు 6ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో నూతనంగా విధులు చేపట్టిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ నవీన్ కుమార్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య పాల్గొన్నారు. జిల్లాలో విద్యుత్ శాఖ అభివృద్ధి దిశగా మరింత వేగంగా పనిచేయాలని వారు ఎస్ఇని అభ్యర్థించారు. పట్టణం మరియు గ్రామాల్లో విద్యుత్ సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని నాయకులు సూచించారు. ఇందుకు స్పందించిన ఎస్ఇ నవీన్ కుమార్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాఖ పనితీరు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

## ఉమ్మడి మండలంలో 130 సర్పంచులకు నామినేషన్లు 489 వార్డ్ మెంబర్లకు నామినేషన్లు

- ■ 2 నామినేషన్ల రిజెక్టు
- ■ 1 నామినేషన్ డబల్
- ■ కొనసాగిన నామినేషన్ల పరిశీలన


నామినేషన్ల పరిశీలనలో పోటీ చేసిన నక్కలపల్లి సర్పంచ్ అభ్యర్థి రాజ్ కుమార్

**ఇటిక్యాల డిసెంబర్ 6, ప్రభాతవార్త;** ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని ఇటిక్యాల. కొత్త ఎర్రవల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా ఈనెల 3.4.5 తేదీలలో మూడవ విడతఈనెల 17వ తేదీన సర్పంచు.వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహించేందుకు గాను అభ్యర్థుల నుండి ఏడుఅభ్యర్థుల నుండి 7 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించారు. 5 తేదీ శుక్రవారం నామినేషన్ల చివరి తేదీ కావడంతో ఎర్రవల్లి మండలంలోని ధర్మవరం నామినేషన్‌కేంద్రంలో అర్ధరాత్రి దాకా నామినేషన్ల వేసేందుకు అభ్యర్థులు పోటీపడ్డారు. దీంతో ఇటిక్యాల మండలంలో 14 గ్రామ పంచాయతీలకు గాను 46 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే 130వార్డులకు గాను 176 మందివార్డ్ మెంబర్లకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దిన్ తెలిపారు . అలాగే కొత్త ఎర్రవల్లి మండలంలో15 పంచాయతీలకు గాను 92 మంది సర్పంచు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయగా 144 వార్డులకు గాను 313 మంది వార్డ్ మెంబర్లకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ తెలిపారు. 6 వ తేదీ శనివారం నామినేషన్ల పరిశీలనలోభాగంగా ఎర్రవల్లి మండలంలో 2 వార్డ్ మెంబర్ల నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు మరో వార్డ్ మెంబర్ నామినేషన్ డబల్ దాఖలు చేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం నామినేషన్ల పరిశీలన ఉండటంతో ఉమ్మడి మండలంలోని 7 నామినేషన్ కేంద్రాలలో పోటీచేసిన అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల పరిశీలన చేస్తుండగా చాలామంది పోటీ చేసిన అభ్యర్థులు వారి నామినేషన్ల పత్రాలను రన్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని దగ్గరుండి చూసుకున్నారు. ఇటిక్యాల నామినేషన్ కేంద్రాల వద్ద ఎంపీడీవో మమ్అబ్దుల్ ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దిన్. ఎంపీఓ సునీల్ పరిశీలన కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల నామినేషన్లను రిజెక్టు అయినట్లయితే పోటీ చేసే అభ్యర్థులు 7.8. తేదీలలో పై అధికారుల వద్దకు అప్పీల్ కోసం వెళ్లే అవకాశం ఉండగా 9వ తేదీ మంగళవారం పోటీచేసిన ఆయా పంచాయతీలలోవార్డులలోసర్పంచులుగా వాడు మెంబర్లుగా పోటీ చేసి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ సెంటర్ల వద్ద వారి నామినేషన్లు విత్ డ్రా చేసుకోనే అవకాశం ఉంటుందని నామినేషన్ కేంద్రాల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం అనంతరం పంచాయతీలలో పోటీలో ఉన్న సర్పంచ్. వార్డ్ మెంబర్ అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ఉంటుందని రిటర్నింగ్ అధికారులు వివరించారు.

## నిర్ణయిత గడువులోగా సీఎంఆర్ అప్పగించాలి

- ◆ మిల్లర్లు పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలి
- ◆ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్


పౌరా బాయిల్డ్ రైస్ మిల్లలతో సమావేశమైన అదనపు కలెక్టర్

**వనపర్తి, డిసెంబరు6 ప్రభాతవార్త:** రబీ 2024,25 సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి ధాన్యం పొందిన బాయిల్డ్ రైస్ మిల్లర్లు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్‌రైస్) సమర్పించేందుకు పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు. శనివారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024,25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్( కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించేందుకు ప్రభుత్వం మూడు నెలలు గడువు పొడిగించిందని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లర్లు నిర్ణయిత గడువులోగా సీఎంఆర్ ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అదే విధంగా రబీ 2024, 25 సీజన్ కు సంబంధించి జిల్లాలోని వివిధ గోడౌన్లలో ఉన్న 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన సీఎంఆర్ కూడా నిర్ణీత గడువులోగా మిల్లింగ్ చేసి అప్పగించాల్సి ఉంటుందని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్,డిఎం జగన్ మోహన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్స్ సేవలు విలువైనవి

- హోమ్ గార్డ్ ఆవిర్భావ దినోత్సవంలో ఎస్పీ జానకీ
- జిల్లాలో ఉత్తమ హోమ్ గార్డ్‌కు ప్రశంసా పత్రాలు




**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** హోమ్ గార్డ్స్ వ్యవస్థ ప్రజల రక్షణ, భద్రత, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక కీలక రంగాల్లో అమూల్యమైన సేవలుఅందిస్తుందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ ధరావత్ పేర్కొన్నారు. 63వ హోమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో హోమ్ గార్డ్స్ కవాతు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా హాజరై కవాతును పరిశీలించారు.అనంతరం హోమ్ గార్డ్స్ సంస్థ స్థాపన లక్ష్యాలు, వారి బాధ్యతలు, సమాజ శాంతి-అభివృద్ధికి హోమ్ గార్డ్స్ చేస్తున్న సేవలపై స్పష్టమైన, ప్రేరణాత్మక సందేశాన్నిఅందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీతో ప్రజల మధ్య పనిచేస్తున్న హోమ్ గార్డ్స్ కృషిపోలీస్ విభాగానికి అత్యంతబలమైన అండగా నిలుస్తుందని అన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో 208 మంది హోమ్ గార్డ్స్ ప్రజల భద్రత కోసం అంకితభావంతో పని చేయడం గర్వకారణమని తెలిపారు. హోమ్ గార్డ్స్ సంక్షేమం, గుర్తింపు, ప్రోత్సాహం పెంపొందించడంలో ముందుండి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ హోమ్ గార్డ్స్ శివరాములు (హెచ్‌జీవో 436), సుశీల (డబ్ల్యూహెచ్‌జీవో 30)లను ప్రత్యేకంగా శాలువ తో సన్మానించారు. హోమ్ గార్డ్స్ వెల్ఫేర్ విభాగం ద్వారా చనిపోయిన హోమ్ గార్డ్స్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. 15,000 చొప్పున నలుగురు కుటుంబాలకు, 20,000 ఒక కుటుంబానికి చెక్కులు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 చొప్పున నలుగురికి, కూతురు వివాహానికి 5,000, మెరిట్ స్కాలర్షిప్ కింద 2,000 చొప్పున ఇద్దరికీ చెక్కులు అందించారు.